ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ  వార్తా విభాగం

## జాతీయవార్తలు

తేది. 29.04.2024.                                    సమయం.07.05 గంటలు

1. May 7 వ తేదీన సార్వత్రిక ఎన్నికల మూడో విడతకు ప్రచారం ఉధృతమైంది. అన్ని రాజకీయ పార్టీల అగ్ర నాయకులు ఓటర్లను ఆకర్షించేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు.

2. లోక్ సభ ఎన్నికల ఆరవ విడతకు ఈ రోజు నోటిఫికేషన్ వెలువడుతుంది.

3. అత్యాధునిక సాంకేతిక పరిజనానాలకు ఉపయోగపడే క్రిటికల్ ఖనిజాలపై కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ ఈరోజు న్యూ ఢిల్లీ లో శిఖరాగ్ర సదస్సు నిర్వహించనుంది.

4. భారత కోస్ట్ గార్డ్ గుజరాత్ తీరం సమీపంలో పాకిస్థాన్ కి చెందిన పడవ నుంచి 600 కోట్ల రూపాయలు విలువ చేసే 86 కిలోగ్రాముల మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకుంది.

5. భారత బంగ్లాదేశ్ మహిళా క్రికెట్ జట్ల మధ్య జరుగుతున్న t 20 సిరీస్ లో మొదటి మ్యాచ్ లో భారత్ 44 పరుగుల తేడాతో విజయం సాధించింది.

ELECTIONS: సార్వత్రిక ఎన్నికల మూడో విడతకు ప్రచారం ఉధృతమైంది. అన్ని రాజకీయ పార్టీల అగ్ర నాయకులు ఓటర్లను ఆకర్షించేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 95 పార్లమెంటరీ నియోజకవర్గం జరుగుతుంది. ఈ దశలో 1351 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ప్రధానమంత్రి బీజేపీ సీనియర్ నాయకుడు నరేంద్ర మోడీ కర్ణాటకలోని బెలగావి Sirsi, Davangere, Ballary లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత పదేళ్ళలో తమ ప్రభుత్వం దేశంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేయడం ద్వారా చిన్న రైతులకు సహాయపడిందని , వ్యవసాయానికి అయ్యే ఖర్చులు తగ్గించి వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్లను ఏర్పాటు చేసేందుకు ఈ చర్య తీసుకుందని చెప్పారు. ఆర్థిక సహాయం ద్వారా 10 కోట్లకు పైగా మహిళా స్వయం సహాయక బృందాలు ప్రయోజనం పొందాయని ప్రధానమంత్రి చెప్పారు. మత్స్య కారుల సంక్షేమం కోసం వేరే మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి, మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డులు ఇచ్చామని కూడా ఆయన చెప్పారు. మత్స్య సంపద యోజన , స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు , కొత్త రైల్వే మార్గాలు , జాతీయ రహదారుల సంఖ్యను 24 నుంచి 47 కి పెంచడం వల్ల కర్ణాటక ప్రజలకు ప్రయోజనం కలిగిందని మోదీ చెప్పారు. శాంతి భద్రతల మెరుగైన నిర్వహణ కోసం తమ ప్రభుత్వం భారతీయ న్యాయ సంహిత అమల్లోకి తెచ్చిందని కూడా ఆయన చెప్పారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం sc St వర్గాలకు ఉద్దేశించిన 11 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఇతర పనులకు మళ్లించిదనీ, గత బీజేపీ ప్రభుత్వం రైతులకు ప్రధానమంత్రి కృషి సమ్మాన యోజన ద్వారా ఇచ్చిన నాలుగువేల రూపాయలను కోత విధించిందని అన్నారు. ఓట్ బ్యాంకు

బుజ్జగింపు రాజకీయాల వల్ల కాంగ్రెస్ హయాంలో కర్ణాటకలో శాంతిభద్రతల పరిస్థితి క్షీణిస్తోందని ఆయన ఆరోపిస్తూ నేహా హిరే మట్ హత్య గురించి రామేశ్వరం కెఫేలో బాంబు పేలుడు గురించి ప్రస్తావించారు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నిషిద్ధ పి.ఎఫ్.ఐ వంటి సంస్థల సహాయం తీసుకుంటుందని ఆయన ఆరోపించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గురించి సందేహాలు వ్యక్తం చేసినవారికి సుప్రీంకోర్టు సరైన జవాబు ఇచ్చిందని ప్రధానమంత్రి అన్నారు. తప్పుడు అసత్య ప్రచారాల ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని బలహీనం చేస్తుందని రాహుల్ గాంధీ రాజాలు మహారాజాలు పౌరుల నుంచి సంపద దోచుకుని దౌర్జన్యాలకు పాల్పడ్డారని అంటున్నారని అయితే శివాజీ మహారాజ్ రాణి చెన్నమ్మ బరోడా గైక్వాడ్ కుటుంబం అహల్యబాయ్ హోల్కర్ మైసూర్ వడియార్ల వంటి వారందరూ కూడా ప్రజల సంక్షేమం కోసం పని చేశారని ఆయన చెప్పారు మన ఆలయాలను ధ్వంసం చేసిన ఔరంగజేబును నవాబులు నిజాములు బాదషాలను విమర్శించేందుకు రాహుల్ గాంధీకి ధైర్యం లేదని మోడీ అన్నారు.     గుజరాత్ లోని ఆనంద్ జిల్లాలో ఒక ఎన్నికల సభలో మాట్లాడుతూ పార్టీ సీనియర్ నాయకుడు రాజ్ నాథ్ సింగ్     nda  హయాంలో మన దేశానికి అంతర్జాతీయంగా ఉన్న ప్రతిష్ట గణనీయంగా పెరిగిందని అన్నారు. 2047 కల్లా ఆభివృద్ధి చెందిన దేశంగా భారత్ సాగిస్తున్న ప్రస్థానానికి ఎటువంటి విదేశీ శక్తి అడ్డంకి కాలేదని ఆయన పునరుద్ఘాటించారు.

సీనియర్ బిజెపి నేత ,  హోం మంత్రి అమిత్ షా కస్గంజ్ జిల్లాలో రాజకీయ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు.  అయోధ్య ప్రాణ్ ప్రతిష్ట లో ప్రతిపక్ష పార్టీలు పాల్గొనలేదని , తాము మేనిఫెస్టోలో చేసిన వాగ్దానాలన్ని నెరవేర్చామని ఆయన అన్నారు.

Odishaలో తమ పార్టీ ప్రచారాన్ని మరింత ఉధృతం చేస్తూ Senior Congress నాయకుడు Rahul Gandhi కేంద్రపడా లోక్ సభ నియోజకవర్గంలో సాలీ పూర్ లో బహిరంగ సభలో మాట్లాడారు. కేంద్రంలో తమ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకి 'Pehli Naukri Pakki' పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

భారతీయ జనతా పార్టీ ప్రజాస్వామ్యని దెబ్బతీస్తోందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అభిషేక్ మను సింఘ్వీ ఆరోపించారు అహ్మదాబాద్లో ఈరోజు విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఇటీవల సూరత్ లోక్సభ స్థానంలో బిజెపి విజయం ప్రజాస్వామ్య సూత్రాల ఉల్లంఘున అని ఆరోపించారు భారతీయ జనతా పార్టీ ధనాన్ని అధికార యంత్రాంగాన్ని సిబ్బందిని దుర్వినియోగం చేస్తోందని ఆయన ఆరోపించారు ఈ ఎన్నికల్లో 417 మంది బిజెపి అభ్యర్థులలో నాలుగో వంతు ఇటీవలే ఇతర పార్టీల నుంచి వచ్చి చేరిన వారనీ ఆయన ఆరోపించారు.

NOTIFICATION: లోక్సభ ఎన్నికల ఆరో విడతకు నోటిఫికేషన్ ఈరోజు వెలువడుతుంది 6 రాష్ట్రాలు ఒక కేంద్ర పాలిత ప్రాంతాల్లో 57 లోక్సభ స్థానాలకు ఈ దశలో ఎన్నికలు జరుగుతాయి ఢిల్లీలో మొత్తం ఏడు స్థానాలు హర్యానాలో మొత్తం పది స్థానాలు ఉత్తరప్రదేశ్లో 14 స్థానాలు బీహార్ పశ్చిమ బెంగాల్లో చేరు ఎనిమిది ఒడిశాలో 6 ఝార్ఖండ్లో నాలుగు స్థానాలకు ఆరో విడతలో పోలింగ్ జరుగుతుంది మే 25వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

ఎన్నికల కమిషన్ మార్గదర్శక సూత్రాలు ప్ర కటనల నియమావళికి సంబంధించి ఆమ్ ఆద్మీ పార్టీ తన ఎన్నికల ప్రచార గీతంలో మార్పులు చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. అడ్వర్టైజింగ్ కోడ్ ప్రకారం మార్పులు చేసి మళ్లీ సర్టిఫికేషన్ కోసం తనకు సమర్పించాలని

ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఆ గీతంలో కొన్ని పదాల పట్ల అభ్యంతరం వ్యక్తం చేసిన ఎన్నికల కమిషన్ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కటకటాల వెనుక నిలబడ్డ ఫోటోను ఒక గుంపు ప్రదర్శిస్తున్న చిత్రాన్ని తొలగించాలని కూడా ఆదేశించింది. ఈ చిత్రం న్యాయవ్యవస్థ పైన ప్రతికూల వ్యాఖ్యానం చేస్తోందని ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శక సూత్రాలను కార్యక్రమ అడ్వర్టైజింగ్ కోడ్లో రూల్ ఆరు ఒకటి జీని ఉల్లంఘిస్తోందని నోటీసులో పేర్కొంది. మరోపక్క ఆమ్ ఆద్మీ పార్టీ ఎన్నికల కమిషన్ ఒక రాజకీయ పార్టీ ప్రచార గీతం పై నిషేధం విధించడం ఇదే మొదటిసారి అని ఆరోపించింది. మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రచార గీతం ఆదర్శ ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించడం లేదని కేవలం వాస్తవాల ఆధారంగా రూపొందించిందని అన్నారు.

రక్షణ సిబ్బంది ప్రధాన అధికారి జనరల్ అనిల్ చౌహాన్ ఫ్రాన్స్ లో పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చారు భారత ఫ్రెండ్స్ చాలా మచ్చ చిరకాలంగా ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఈ పర్యటన మరింత పటిష్టం చేసిందని రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక రక్షణ సహకారానికి మరింత ఊపునిచ్చిందని రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. క్రిటికల్ ఖనిజాలపై గనుల మంత్రిత్వ శాఖ ఈరోజు న్యూఢిల్లీలో ఒక శిఖరాగ్ర సదస్సు నిర్వహించనుంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలకు కీలకమైన క్రిటికల్ ఖనిజాలను శుద్ధిచేసి వాటి నాణ్యత పెంచేందుకు ఉద్దేశించిన బెనిఫిసియేషన్ ప్రాసెసింగ్ ప్రక్రియల విషయంలో పరిజ్ఞానాన్ని ఇచ్చిపుచ్చుకునేందుకు సృజనాత్మక పెంపొందించేందుకు ఈ రెండు రోజుల శిఖరాగ్ర సదస్సులో చర్చలు నిర్వహిస్తారు. భారత్లో అతివేగంగా ఆర్థిక పెరుగుదల సాధిస్తూ పరిశుభ్ర ఇంధనం కోసం బృహత్ లక్ష్యాలను నిర్దేశించుకున్న నేపథ్యంలో ఈ సదస్సు జరుగుతుందని క్రిటికల్ ముడి పదార్థాలకు దేశీయంగా సరఫరా జరిగేలాగా తక్షణం ఏర్పాట్లు

చేసుకోవాల్సిన అవసరాన్ని గుర్తించి ఈ సదస్సు ఏర్పాటు చేశామని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన తెలిపింది. పారిశ్రామిక దిగ్గజాలు ప్రముఖులు అంకుర పరిశ్రమలు ప్రభుత్వ అధికారులు శాస్త్రవేత్తలు పరిశోధకులు విద్యార్థులు విధాన నిర్నేతల వంటి వివిధ భాగస్వాములను ఒకే వేదికపైకి తీసుకువచ్చి క్రిటికల్ ఖనిజాల గురించి చర్చలు నిర్వహించనున్నారు.

గుజరాత్ లోని పోర్ బందర్ తీరం సమీపంలో పాకిస్తాన్ కు చెందిన ఒక పడవ నుంచి భారత తీర ప్రాంత రక్షక దళం 86 కిలో గ్రాముల మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకుంది వీటివిలువ అంతర్జాతీయ మార్కెట్లో 600 కోట్ల రూపాయలని అంచనా వేస్తున్నారు నూకలో ఉన్న 14 మంది వ్యక్తులను కోస్ట్ గార్డ్ అరెస్టు చేసింది అరేబియా సముద్రంలో నిన్న అర్ధరాత్రి జరిపిన సైనిక చర్యలో గుజరాత్ ఉగ్రవాద వ్యతిరేక దళం నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఈ పాకిస్తాన్ పడవను ఆపి స్వాధీనం చేసుకుందని అధికార ప్రకటన ఒకటి తెలిపింది. గత మూడేళ్లలో కోస్ట్ గార్డ్ ఇటువంటి సైనిక చర్య జరిపి మాదకద్రవ్యాలు స్వాధీనం చేసుకోవడం ఇది 11వసారి.

భారత బంగ్లాదేశ్ మహిళా క్రికెట్ జట్ల మధ్య జరుగుతున్న t 20 సిరీస్ లో మొదటి మ్యాచ్ లో భారత్ 44 పరుగుల తేడాతో విజయం సాధించింది. Sylhet International Cricket Stadium లో నిన్న జరిగిన మ్యాచ్ లో భారత జట్టు ముందు బాటింగ్ చేసి 7 వికెట్ల నష్టానికి 145 పరుగులు చేసింది. Bowler Renuka singh 18 పరుగులకు మూడు వికెట్లు తీసుకోవడంతో Bangladesh 101 పరుగులకే పరిమితం అయింది. Harmanpreet Kaur నేతృత్వంలోని భారత మహిళల క్రికెట్ జట్టు బంగ్లాదేశ్ లో అయిదు మ్యాచ్ ల సిరీస్ లో ఆడుతోంది.

ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ సన్‌రైజర్స్ హైదరాబాద్ పై ఘనవిజయాన్ని సొంతం చేసుకుంది. చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ తో మ్యాచ్ లో 213 పరుగుల విజయలక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ 134 పరుగులకే కుప్పకూలి 78 పరుగుల తేడాతో ఓడింది.